# అన్యాయం

ఆపరేషన్ థియేటరు సినిమా సెట్టింగులా అందంగా వుంది. తుడిచిన అద్దంలా శుభ్రంగా వుంది. కల్లాకపటం తెలీని మనసులా నీటుగా వుంది.

ఆ థియేటరు మధ్యలో కాళ్ళు చేతుల్లేని స్టెయిన్‌లెస్ స్టీలు బల్ల వుంది. ఆ బల్ల మనిషి పడుకోడానికి సరిపోతుంది. ఆ బల్ల నడుంలేని పిల్ల పక్కను చేసేటట్టుగా కావల్సిన ఏంగిల్లో తిరుగుతూంది. కావల్సిన ఏంగిల్లో ముడుచుకుంటుంది.

ఆ పక్కనే అద్దాల బల్ల వుంది; ఆ బల్లకు నాలుగు కాళ్ళూ, నాలుగు చక్రాలు వున్నాయి. ఆ బల్లమీద తెల్లటి గుడ్డ పరిచివుంది. ఆ గుడ్డమీద కత్తులూ, కటారులూ వున్నాయి. అవి జిగ్‌జిగ్‌మని మెరుస్తున్నాయి.

ఆ రూములోకి కొండయ్యను స్ట్రెచ్చర్‌మీద తీసుకు రాలేదు. మోసుకొని కూడా తీసుకురాలేదు. నడిపించి తీసుకు వచ్చేరు.

కాని కొండయ్య ద్వారం దగ్గరే నిలబడి పోయేడు.

కొండయ్య ముప్ఫైయేళ్ళ వయసుతో, అరవై కేజీల ఒళ్ళుతో, తెల్లటి పంచెతో, నల్లటి ఒళ్ళుతో, గజ గజ వణుకుతో చేతులు కట్టుకొని నమస్కారం పెట్టి నిలుచున్నట్టుగా నిలబడి పోయేడు.

అతనికి తొడల దగ్గర చిన్న ఆపరేషను చేయాల్సివుంది. కాని అదేదో పెద్ద ఆపరేషననుకొని, చెప్పలేనంత భయపడి పోతున్నాడు కొండయ్య.

వణుకుతున్న కొండయ్యను నవ్వుతూ బల్లమీదకు ఆహ్వానించేడు రామారావు.

రామారావు డాక్టరు.

ఆ డాక్టరే సర్జను. ఆ డాక్టరిదే ఆపరేషను థియేటరు. దానికి అనుకొని వున్న ఆసుపత్రంతా అతనిదే. పేషంట్లు యిచ్చే ఫీజులు అతనికే. కంపౌండరూ, నర్సులూ, పాకీవాళ్ళూ అంతా అతని దగ్గర పని చేస్తున్న వాళ్ళే!

డాక్టరు ఆహ్వానాన్ని తిరస్కరించలేక, తిరస్కరిస్తే రోగం కుదర్దుగనక ఆ బిల్ల దగ్గర కెళ్ళేడు. వెళ్ళి ఆ బిల్లను చూసి శవపేటికను చూసినట్టుగా జడుసుకున్నాడు.

ఆ బిల్ల ఎంతమందికి ప్రాణాలు పోసిందో....? ఎంత మంది ప్రాణాలు తీసిందో....!

బిల్ల చుట్టూ డాక్టరూ, కంపౌండరూ, ఒక తెల్ల నర్సూ ఒక నల్ల నర్సూ వున్నారు. వాళ్ళ బట్టలు తెల్లగా వున్నాయి. వాళ్ళ మూతులకు తెల్లటి గుడ్డలున్నాయి. వాళ్ళ చేతులకు తెల్లటి గ్లౌజులున్నాయి.

"పడుకోండి" అంది తెల్లనర్సు

పడుకున్నాడు కొండయ్య.

"భయపడకండి" అంది నల్లనర్సు.

భయపడుతున్నాడు కొండయ్య

అతని శరీరంలో ఆపరేషను చేయాల్సిన భాగంమీదకు, చక్రాల మీద పోజుగా నించున్న లైటుని తీసుకొచ్చి ఫోకస్ చేశాడు కంపౌండరు. ఆ లైటు ఎటువంచితే అటు తిరగ్గలదు. దాని డయామీటరు అడుగున్నర వుంటుంది.

నల్లనర్సు అతని నల్లటి కాళ్ళమీదున్న ఆ ఒక్క తెల్లపంచినీ విప్పేసింది.

కొండయ్యకు వచ్చినంత సిగ్గేసింది. థియేటరు చీకటిగా వుంటే సిగ్గు తగ్గుతుందేమోనని కళ్ళు రెండు చేతుల్తో మూసేసుకున్నాడు.

కంపౌండరు ఆ రెండు చేతుల్ని కళ్ళ మీంచి తీసేసి గుండెల మీద వేసేడు.

ఎవరి గుండెలమీదో కాదు—కొండయ్య గుండెలమీదే!

కొండయ్య గుండె అదురుకి, గుండె మీదున్న కొండయ్య చేతులు వణుకుతున్నాయి.

అతని చేతుల మీద తెల్లటి గుడ్డ కప్పింది నల్లనర్సు.

"నీకేమైనా బాధగా వున్నా, ఏమైనా చెప్పాలనిపించినా నోటితో చెప్పు. కాని చేతుల్తో చెప్పకు. చేతులు గుండెమీంచి తియ్యకు. పొరపాటు నైనా లేపకు. జాగ్రత్తగా వుండాలి. అర్థమయిందా ?"— అన్నాడు డాక్టరు.

కాని 'ఏ క్షణంలోనన్నా చేతులు పొజిషన్ నుంచి తీసేస్తానేమో, కదాల్చి లేపపోతానేమో' అని భయపడుతున్నాడు కొండయ్య.

జరిగే ఆపరేషన్ కనిపించకుండా కొండయ్య నడుం దగ్గర చిన్న తెర ఏరేంజి చేశాడు కంపౌండరు. కొండయ్య కళ్ళు తెరిచి చూశాడు. డాక్టరు తలకాయ, తెల్లనర్సు జుట్టుముడి తప్ప మరేం కనిపించలేదు. కళ్ళు మూసేశాడు. మళ్ళీ కళ్ళు తెరవడం ఆపరేషనంతా అయిపోయాకే-అని నిశ్చయించుకున్నాడు.

"ఇప్పుడు తిమురు ఇంజక్షన్ నెమ్మదిగా ఇస్తాను. కంగారు పడకండి" అన్నాడు డాక్టరు

ఇంజక్షన్ ఇస్తుంటే కొండయ్య అంత కంగారు పడలేదుగాని.... [illegible]న్నది విషయం !

"నీ పేరు కొండయ్య కదూ !"-అతని పేరు కొండయ్యని తెలిసే అడిగాడు డాక్టరు రామారావు.

"అవునండి"

"ఏం పని చేస్తుంటావు ?"

"నా పనేటా ? సూడండి ! మీరు డాక్టర్లు. మనుషుల్ని కోస్తారు. కోసి మరామత్తు సేస్తారు. సేసి కోసిన శరీరాన్ని కుట్టేసి అతికించేస్తారు నానూ అంతేనండి. ఇలాగే కోసేత్తాను, అతికించేత్తాను. ఏటి ? మనుషుల్ని కాదండి--చెప్పుల్ని, పైపుల్ని"—అని అందామనుకొని అనలేక 'వెల్లదునండి' అన్నాడు.

"పెద్దరు పన్నమాట. బాగుంది--చూడు కొండయ్యా ! మీ కంపె

నీలో మెడికల్ ఫెసిలిటీసు—అంటే వైద్య సదుపాయాలు బాగుంటాయి కదూ ?"

"బాగుంటాయండి....కాని డాక్టరు బాబూ అది మూనాళ్ళ ముచ్చట మాత్రమేనండి."

"అదేం;"

"అదేనండి వచ్చేనెల కానించి వెధవ 'ఇయ్యెస్సయ్యి' ఆస్పత్రే మాకు గతండి."

ఇ. యస్. ఐ. (ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్సు కార్పొరేషన్) పారిశ్రామిక ఉద్యోగుల సౌకర్యార్థం ఉద్దేశించబడిన చట్టబద్ధమైన సాంఘిక భద్రతా పథకమని ఇ.యస్.ఐ. రీజనల్ డైరెక్టరు డైరెక్టుగా హైదరాబాదు నుంచి కొండయ్య దగ్గరకొచ్చి నచ్చచెప్పినా 'నా నమ్మను' అని ముఖం మీదే అనేస్తాడు కొండయ్య.

"అయితే కొండయ్యా! ఇ. యస్. ఐ. ఆస్పత్రి మంచిది కాదా!"

'ఏటీ డాక్టరూ! తెల్సి అడుగుతూండా ? తెలవక అడుగుతూండా?' ....బుర్ర గోక్కోవాలనిపించింది కొండయ్యకి. కాని చేతులు కదప కూడదుగా!

"ఇదేటండీ అలాగంటారు. ఇంతవరక్కా మా కిష్టమొచ్చిన డాక్టరు కాడ నచ్చినట్టుగా వైద్యం తీసుకుంటున్నామండి. మా డాక్టరు పంపుగారు కూడా మారాజండి. ఆ బాబుకి చేతులెత్తి మొక్కాల. ఆ బాబు రోగమొచ్చి నోళ్ళందర్నీ ఎంచక్కా సూస్తాడు. ఆ బాబుకి సేత గాకపోతే ఫెసలిటీసులు ఏదో అంటాడు. సూసేరా....అదే మీలాంటోళ్ళ కాడికి పంపుతాడు. సూడండి తమరు నా యాక్రీసన్‌కి రెండొందలవుతా దన్నారు, నాను సరేనన్నాను. మీరు మూడొందలవుతాదన్నా నాను సరే నంతాను. ఎందుకెరికాండి. తమరు డబ్బు ముట్టినట్టు రసీదు ఇచ్చేత్తారు కదేటి! ఆ రసీదు మావు కంపెనీకి సూపిస్తే మావు రోగానికి ఖర్చు పెట్టిన డబ్బంతా-ఎంతయినా-ఇచ్చేత్తాదండి కంపెనీ. అంటే ఏటన్న మాటా మంచి వైద్యం దొరికినాది. ఖర్చెట్టిన డబ్బొచ్చేసినాది కదండీ.... డాక్టరు బాబూ మీకిదంతా తెలవదంటే నానమ్మనండి."

డాక్టరు పైకి నవ్వేడు గాబట్టి కొండయ్యకి డాక్టరు నవ్వు విని పించింది,

నర్సులు నవ్వలేదు గాబట్టి కొండయ్యకి వాళ్ళ నవ్వులు విని పించలేదు.

డాక్టరు బాబుగారి ముఖం సూత్తేనే మాటాడ్డానికి బయ్యవేసింది.— అలాంటిది నాతో డాక్టరు, డాక్టరుతో నాను ఎన్నాళ్ళోంచో ఎరుగున్న మనుషు లాగ మాటాడేసుకుంటున్నామేటి? ఇపుడు నాకంత బియ్యం వేయడం లేదేటి?....అసలందుకనేమో డాక్టరు బాబో నన్ను మాటల్లో పెడ్తారంటు! ....అరె తప్పనిపిస్తు అందుకే అళ్ళని డాక్టేర్లన్నారు మరి.

"అదంతా నాకొక్కడ్దిగా తెల్సనుకో. కాని యీ. యస్. ఐ. మంచిది కాదని మాత్రం తెలీదు" అన్నాడు డాక్టరు.

"అదేం ఈయస్సయ్యండి దరిద్రం. దాని మీద మన దరమాసు పత్రి నయం.

"ఆహాఁ!"

"అవునండి. దాని సంగతి నాకు బాగెరిక. నాకు ఇంతకు ముందు పంజేసిన ప్రయివేటు కంపెనీలో యీయస్సయ్యి ఆసుపత్రంటేటో మాబాగా అనుబవవండి. అక్కడ ఎలాంటి జబ్బుకైనా రంగునీళ్ళా, ఏటేటో మాత్రలూ నండి. అదీనీ ఆటికోసం డూటీకి సెలవెట్టి పొద్దల్లా లైనులో నిలబడి పడిగాపులు కాయాల. పగోడికైనా వద్దండి ఆ వెధవాసుపత్రి.'

"ఛఛ! మరీ అంత ఘోరంగా ఉంటాదటయ్యా బాబూ."

"మరేటండి ఆ రంగునీళ్ళు ఆ మాత్రలు మింగి జబ్బు మీద జబ్బు తెచ్చుకోడవేఁనండి. ఈ భాగ్యానికే మా జీతంలో నూటికి నాల్రూ పాయలు చొప్పున కోసేత్తారండి. అంటే నాకాడ పదిరూపాయలాక కోసేత్తారన్నమాట: (తపరు నన్ను కోసేత్తున్నారు) గోరవేఁ కదండే."

"ఘోరవేఁ మరి."

"డాక్టరు బాబూ! ఇందులోన మరో పెద్ద లిటిగేషనుందండి."

"లిటిగేషనా!"

"అవునండి. పదొందలు జీతం తెచ్చుకుంటున్నోళ్ళా, ఆఫీసర్లూ

యీయయస్సయ్యి ఆసుపత్రి కెళ్ళనక్కర్లేదటండి. ఆళ్ళు మామూలుగానే తవరు లాంటోళ్ళ కాడకొచ్చి మంచి వయిద్జిం తీసుకొవచ్చటండి. సూడండి తేడా? ఆఫీసర్లే మనుషులు! మావు మనుషులం కాదు! కూలాడికోనేయం. ఆఫీసర్లక్కనేయం! చిన్న జీతగాడికోనేయం. పెద్ద జీతగాడికోనేయం. అసలాళ్ళు మా మీద ఏటండి ఎక్కువ పొడిచేసేది! డిజయిను ఇంజినీరు బాబు ఏటో నాలుగు బుక్కులు ముందుని పడేసుకొని డిజయిను సేసేసి డ్రాయింగులు గీయించీసి మా ప్రొడక్సను డిపార్టుమెంటు మీద కిసిరేత్తాడు. ఆటిని మా ఫోరుమేను అందుకొని మాకాడ కొట్టుకొని పాలొత్తాడు. ఆ డ్రాయింగుల్లో నున్నట్టు సేసేయమంతాడు. సేసేయమని పూర్తిగా సెప్పకుండానే అటు మరెక్కడికో పరుగులెత్తాడు. అదేటో గానండి డాట్రు బాబు మా ఫోరుమేను డూటీలో నున్నంతసేపూ అలా కొంపలు మునిగిపోతున్నట్టు ఒకటే పరుగులెడ్తుంటాడండి. ఇక ఆ పడేసిన డ్రాయింగులు మా కర్మం కావండి. అసలాళ్ళకి అర్థమైతే కదేటి నాలుగనాలు పొడవు, రెండంగుళాల డయామీటరున్న పైపు మధ్యలో ప్లేటు పెట్టి వెల్డింగు చేశేయాలట! ఎలా సేత్తావండి చెప్పండి. పైపు కన్నాం పెద్దది కాదు. పైపు సయిజు చిన్నది కాదు. అలాటప్పుడు వెల్డింగు ఎలా వీలవుద్దో చెప్పండి. మాకేమైనా మాయలూ మంత్రాలొచ్చనుకుంటున్నారేటో ఆఫీసరు బాబులు! ఇలా ఒకటే కాదండి. ప్రతీదీనూ అన్నీ ఎందుకూ పనికిరాని డ్రాయింగులూనూ, పనికిరాని సూప్రవయిజింగులునూ. గమ్మత్తు సూడండి డాట్రుగారూ! ఆకరికి మావే సెప్తావండి ప్లేటుని వెల్డు చేయాలంటే పైపుని కోయాలనో, అదనో, ఇదనో."

"భలేవాడివయ్యా కొండయ్యా" - నవ్వేరు రామారావు.

రామారావు నవ్వేటప్పుడు కూడా రామారావు చేతిలోని కత్తెర కదుల్తూనే వున్నాయి.

"ఇంతకీ అసలు విషయం వదిలేశావు. అది చెప్పు మరి"

"ఏటి చెప్పాలండి మా కుక్కపాట్లు! సూడండి ఆఫీసర్లకి మాకూ దర్జాల్లో, జీతంలో తేడా వుండొచ్చుగానండి కళ్ళు, కాళ్ళు ఆళ్ళకున్నట్టే మాకూ వుంటాయి. బతుకుమీద ఆశ ఆళ్ళకున్నట్టే మాకూ వుంటాయి

ఆళ్ళ రక్తం ఎర్రగున్నట్టే మా రక్తం ఎర్రగుంటాది. ఆళ్ళకొచ్చే రోగాలు మాకొచ్చే రోగాలూ ఒకేలాగుంటాయి. కాని వయిజ్జం ఆళ్ళకోలా గుండాల. మాకోలా గుండాల ! ఆళ్ళకి ఖరీదైన వయిజ్జెం. మాకు దిక్కు-మాలిన వయిజ్జెం. అదటండీ నేయం ?"

"న్యాయంకాదు"

"మాకు నేయం చూసేవాళ్ళు ఒవులున్నారు చెప్పండి"

"ఎవల్లోని ? సూడండి డాట్రు బాబూ. మేం సదువుకోనేదు. మాకు ఒళ్ళొంచి సెమట్లు కక్కడం తెల్సు. మాకు గొడ్డులా బాధలు పడ్డం తెల్సు. కాని ఆ బాధల్నించి తప్పుకోడం మాకు తెల్దు. అందుకే ఎవడో సదూకున్నోన్ని అన్నీ తెల్సినోన్ని 'మా కన్నేయం జరిగేటప్పుడు అడుకోరా కొడకా' అని మావు(నిలబెట్టాం. నీవే మాకు పెసిడెంటువీ, దేవుడివీ అంటాం"

"అంతే యూనియన్ లీడరేనా ?"

"అవునండీ"

"అయితే ఈ విషయంలో అతనేవంటాడు ?"

"ఆడేటంటాడండి. ఆడొక జిత్తులమారి లంజకొడకు - షమించండి డాట్రుబాబూ నాకా పేశరంవస్తే నోరు తినగెల్దు"

"ఫర్లేదు చెప్పు చెప్పు ఆ 'లంజకొడకు' నక్కజిత్తులు"

డాక్టరు కూడా లంజకొడకు అనడం కొండయ్యకు ముచ్చటేసింది.

"ప్రెసిడెంటుగాడిది ఊరు ఇక్కడకాదు. యుద్యోగం మా కంపెనీలో కాదు"

"మరి !"

"ఇనుండిమరి. ఆడికోవూరూ, యుజ్జోగం అంటూ ఏవీలేవండి. ఇలాగే మన ఆంధ్రదేశంలో రెండు మూడు కంపెనీల్లో పెసిడెంటు గిరి వెలగబెడుతున్నాడండి ఆడు మొట్టమొదట కమ్యూనిస్టట. ఆ యెనక నాలుగు పార్టీలు మారి నాలుగు మెడలు కట్టేడట. ఇపుడు ఇందిరమ్మ కాంగిరేసు బలంగా వున్నాది గాబట్టి ఇపుడాడి పారిటీ ఇందిరమ్మ కాంగిరేసు ! .... డాట్రుబాబూ ! ఆడి దుబ్బరోలు మొహం సూడగానే తెలుస్తా

దండి ఆడు మాయదారి లంజకొడుకని. నాలుగు కంపెనీల్లో అనుభవం' మాయా వున్నాయిగదానైప్పి మావుఁపెసిడెంటుగా ఎట్టుకుంటే ఆ లంజ కొడుకు ఆ అనుభవాలు, మాయలూ మామీద గుమ్మరిత్తున్నాడండి...."

డాక్టరు నవ్వేడు

"....సూడండి డాట్రుబాబూ ! యూనియను తల్సుకోవాలేగాని— తల్సుకుంటే యీ యస్సియ్యేటి, మేనేజిమెంటు సేసే అన్నేయాలేటీ - ఏదీ మన్మొలేక్కటీ సేయలేవు. యూనియను పేరు సెబితే మా మీద ఈగలు, దోమఁలు కూడా వాల్లేవు. ఎన్నో కంపెనీల్లో ఆ కంపెనీ యూనియన్లు యీయస్సియ్యి పద్దని పోరాడి నెగ్గేయండి. కొన్ని యూని యన్లు సమ్మె చేస్తే, మరి కొన్ని యూనియన్లు కోర్టులెక్కి 'స్టే'లు మీద 'స్టే'లు తెచ్చి ఆఖరికి నెగ్గేయండి. అయితే మీరెందుకు సమ్మె చేయ గూడదూ ? లేకపోతే కోర్టుకెక్కి ఎందుకు సాధించగూడదంటారు ? నా కెరిక ! కాని డాట్రుబాబూ ! మా కంపెనీ ఒక ముదనష్టపు కంపెనీ. దాని మానీజిమెంటు ఓ నెంబరు వన్ను దొంగల ముటా : ఆ దొంగల ముటాకి మా యూనియను వంతపాట !"

"దొంగల ముటా వంతపాట! ....ఏమిఁటయ్యా పాట ? నాకర్థం కావడంలేదు"—అన్నాడు నవ్వుతూ డాక్టరు.

"మీకరదం కాదండి మీకరదం కావాలంటే జరిగిన నాగోతం సెప్పాలండి"

"చెప్పు, చెప్పు....ఏదో పెద్ద కథేలాగుంది"

కొండయ్యకి ఏదో ఆపరేషను చేస్తున్నట్టు తెల్సుగాబట్టి ఏదో చేస్తున్నట్టు వుందిగాని అతనికి బాధా, భయం అనిపించడంలేదు. అయినా కళ్ళు తెరవలేదు. కళ్ళు తెరవదల్చుకోలేదు.

"సూడండీ ! ఆ మద్దెన ఏ గోడలమీద సూసినా, ఏ రోడ్లమీద సూసినా 'కార్మికుల్ని గాడిదలన్న మానేజింగు డవిరెట్రు హరిహరన్ నశించాల ! చ్చెమాపణ చెప్పుకోవాల' అని ఇంతేసి అచ్చరాలు (చేతు లెత్తి చూపించబోతుంటే కంపౌండరు హెచ్చరించేడు) తవఁరు సూశ్శేదా ?"

"అవునాను. చూసేను. దాని గురించి మీరు సమ్మె చేసేరుగదూ! ఆ సమ్మె ఏమయ్యిందీ? హరిహరన్ క్షమాపణ చెప్పుకున్నాడా?"

"అందుకే మీకు ఆ సమ్మె గురించి బొత్తిగా ఏమీ తెల్దన్న మాట! యం. డి. గారు (మేనేజింగు డైరెక్టరు) అదెక్కడి క్షమాపణ చెప్పుకుంటారండి. ఇలాంటివాట్లో అది తల తెల్లగా పండిపోయి ముదిరి పోయాడండీ"

"మరి ఎం.డి. మిమ్మల్ని గాడిద లెందుకన్నాడు?"

"ఏ లంజకొడుకు అనగలడండి మమ్మల్ని గాడిదలని!"

"మరి?"

"ఇదండి మరి! ఇదంతా రాజకీయాల బాగోతమండి. యమ్డీకీ చీఫ్ పర్సనల్ ఆఫీసరు రామన్‌కీ బొత్తిగా పడదండి. ఎందుకు పడదంటే ఆడూ దొంగే! ఈడూ దొంగే! ....చూడండి ఇంగిలీసు సినిమాల్లోను..."

"ఇంగ్లీషు సినిమాలు చూస్తావేంటి?"

"నాకు తెలుగు సినిమాలంటే మా గొప్ప తలనొప్పండి. ఇంక హిందీ అంటే పరమ బోరండి... అంచేత ఒక్క ఇంగిలీసు సినిమాలే చూస్తానండి నాకు సోఫియాలారెననా, గెగరీపెక్కూ అన్నా పెద్ద ఇష్టమండి—అవరా ఒగ్గేయండి. చూడండి ఈమధ్య నొచ్చిన ఇంగిలీసు సినిమాల్లోను నలుగైదుగురు కలిసి డబ్బునో, బంగారాన్నో దొంగలించి దానికి అవంతా ఒక్కడే కొట్టేద్దామని ఆళ్ళోళ్ళను ఆళ్లు కొట్టుకుంటారు. అలాంటి సీనుమా చూసండి ఆళ్ళిద్దరీను. అంచేత యమ్డీని ఎలాగైనా వెళ్లగొట్టేస్తాన్ని రామన్‌గాడు మా యూనియన్ ప్రెసిడెంటుని వాడు కొన్నాడండి....అయిదువేలు లంచం గూడా ఇచ్చేడటండి. ఆణ్ణి గద్దెదింపేస్తే మరో అయిదువేలు లంచం ఇస్తానన్నాడటండి లంచగొండి లంజకొడుకు"

"ఏమిటీ? రామన్ లంచగొండా!"

"అయ్యో! మీకు తెల్దేటండి. ఆడు లంచం గుంజడంలో నెంబరు వన్ను.... మా కంపెనీలో సగంమందికి పైగా ఆడికి లంచంగట్టి యుద్యోగాలు తెచ్చుకున్నోళ్ళేనండి. ఇంతసెప్పేక మీకాడ దానికెందుకండి.

నాను కూడా ఆ పట్టు బుర్ర లంజకొడక్కి లంచం గట్టడే పనవ్వలేదండి. లంచం కద్దేగాని దాని యుజ్జోగానికి లంచం గట్టక ఏం చేస్తావండి.... ఇంతకీ అసలు సంగతి ఒగ్గేసాం. ఎంతదాక సెప్పానండి ?"

"రాముస్ లంచం తినిపించి మీ ప్రెసిడెంటుని బుట్టలో వేసుకున్నాడనీ"

"ఆఁ: బుట్టలో ఏసుకున్నాడని సెప్పాను గదండీ.... ఈ సంగతంతా పచ్చులం మాకు తెల్దండి. ఇక పెసిడెంటు లంజకొడకు ఆంబోతులా మామీద పడ్డాడండి. ఏవో పది డిమాండ్లు అని చెప్పి- అవి మేనేజిమెంటు ఇవ్వకపోతే సమ్మె సేదారని తలొకాక్కడ ఐదేసి రూపాయలు వసూలు సేసేడండి. వసూలు సేసిన సొమ్ము పదులుకాదు, వందలు కాదు. వేలండీ వేలు! పదివేలు!.... ఇక అటు జూస్తే ఆ పది డిమాండ్లలోనూ సచ్చి గింజుకున్నా ఒక్కటీ కూడా ఇవ్వనసేసిందండి మొండి మేనీజిమెంటు. దాంతో పెసిడెంటుగాడు మాకు కిర్రెక్కించేడండి. మేనేజిమెంటుమీద కసి, సమ్మె మీద సరదా కల్గించేసాడండి ... వార్రి బాబూ! సమ్మె సేసేదాక కాళ్ళు నిలబడేవి కావనుకోండి.... ఇలా గుండగా.... సడన్‌గా మాదిమాంతు మారిపోయిందండి."

"అదేఁటి?"

"ఇనండి మరి. ఓరోజు ఏటయ్యిందంటే.... ఒక వర్కరు యమ్డీ కారు కడ్డంగా వచ్చేడటండీ. ఆ అడ్డం వచ్చిన వర్కర్ని యమ్డీ కళ్ళు కనబడవురా గాడిదా, అనన్నాడటండీ. పక్కనేవున్న మరో వర్కరు అదేటిసాబ్, అలాగంటారంటే 'అవున్నా అంటాను, మీరంతా గాడిదలంటాను, ఏటి సేత్తార్రా గాడిదకొడకా' అని అన్నాడట: ఈ సంగతి కంపెనీ, కంపెనీ అంతా పెసిడెంటుగాడి పాపంలా పాక్కిపోనాదండి.

"అలాగా"

"అవునండి, అప్పటికే మేనేజిమెంటు మీద కసిగా, కోపంగా వుడికిపోతున్నామేమో — దాంతో మాకు అరికాలి మంటలు నెత్తికెక్కేయండి. వర్కర్లంతా నాగుల్లా బుసలు కొట్టేరండి. నిప్పులవర్షిల్లా రుసరుసలాడిపోనారండి. ఆరోజు ఒవులుపీ పనిసేయడం మానేసి పైకొచ్చేసి

నావండి. నా అభిప్రాయంగా జనరలుబాడీ మీటింగు ఎట్టి 'యమ్‌డీగాడు తెలుగోళ్ళ అందర్నీ గాడిదలన్నందుకు క్షమాపణ సెప్పుకోవాలనీ, అప్పటిదాకా అనుండా సమ్మె సేయాలని— మాసేత చప్పట్లు కొట్టిం చేసిగాని సమ్మెకి కికిలేరు సేస్సినాడండి పెసిడెంటు లంజకొడుకు. గమ్మ త్తేంటంటే వాళ్లు వాడా! యమ్‌డీ ఒవుర్ని గాడిదలన్నదీ మాకు ఇంత వరకూ తెల్దు. తెల్సుకుందారన్న అయిడియా కూడ అప్పుడు మాకు రాలేదు.... ఏటంటేనండీ మాకు అభిమానాలు, ఆవేసాలూ వుంటాయే గాని ఆలోసించడం, అడుగు ఎనక్కెయ్యడం మాకు తెల్దు. అణ్ణి సంపే స్తానంటే సంపేయడవేఁ! లేదు లేదు, అణ్ణి పూజిద్దావంటే ఆకాశానికెత్తే యడవేఁ; అదండి మా తంతు.... అందుకే గదండి కల్లాకపటం లేని మమ్మల్ని తోలు బొమ్మల్నిసేసి నాయికులనోళ్ళు ఆళ్ళ సొద్దాలకి బలిసేత్తున్నారు."

"ఆ మాట నిజవేఁ"

"ఆఁ! మావుఁ సమ్మె మొదలెట్టినావని సెప్పేను గదండీ! పర్మినెంట్లవంతా నూటికి నూరిపాళ్ళు డూటీకెళ్ళడం మానేశావండి. ఆడోళ్ళు సమ్మెలో మా రేదుగానండీ తక్కినోళ్ళంతా ఒక మాట మీద- ఒక తాటి మీద నిలబడ్డావండి."

"మీ కంపెనీలో ఆడపిల్లలు ఉన్నారేవిఁటయ్యా!"

"అయ్యబాబోయ్! ఆళ్ళు లేకపోడవేటండి. ఆళ్లలేకుండా ఏ కంపెనీవుంది సెప్పండి? మా కంపెనీలో కనీసం ముప్ఫయిమంది వుంటా రండి. అంతా వయసుతో పిటపిటలాడుతున్న ఆడపిల్లలేనండి. అంతా అప్పుడే పెళ్ళయినోళ్ళూ, ఇంకా పెళ్ళి కావల్సినోళ్ళూనండి! పెళ్ళి కావల్సినోళ్ళే బోల్డు మందున్నారండి!"

"అబ్బ! అంతమంది ఉద్యోగాలు చేస్తున్నారన్నమాట!

"సేంపక ఏటి సేత్తారు సెప్పండి? ఆడపిల్లలు ఏ మొగుర్లో, సల్లుర్లో ఛాసుపోక ఉద్యోగాలు సేతున్నారేమోగాని తక్కినోళ్ళంతా ఇంటిలో సరిగా గడవకే ఉద్యోగాలు సేత్తున్నారంట. లేకుంటే ఏ అమ్మా,

బాబు ఆడపిల్లల్ని ఇంట్లోంచి ఎందుకు పైకి రానిత్తారు?.... నన్నడిగితే శాసీయగూడదంటానండి."

"అదేంటయ్యా అలాగంటావు ఈ కాలంలో కూడా."

"ఏ కాలంలో కానివ్వండి మగాడి ఇనప్పాదాల కింద పువ్వులా పిప్పయి పోవలసిందేనండి ఆడది ఆఁ!"

"ఏమిఁటోయ్— కవిత్వం చెబుతున్నావ్?"

"నా బోటి ముండా కొడక్కి కవిత్తాలేటిగాని- నాను సెప్పేంది అచ్చరాలా నిజవండి. అలా కాపోతే ఏ ఆడపిల్లకి భద్రత వుంది సెప్పండి మా కంపెనీలో? ఆకరికి అరవయ్యేళ్ళ ముసలిడొక్కు ఆఫీసరు లంజా కొడుకిలికూడా యుద్యోగానికొచ్చే పరాయి ఆడది పటికబెల్లంలా కనిపిస్తాదండి. ఆ లంజ కొడుకుల్కి అంతేసి కూతుర్లున్నారనీ- ఆళ్ళు కూడా తన కూతుళ్ళాంటోళ్ళేనని గేనం ఎందుకుండదోనండి! మా కంపెనీలో ఆడపిల్లలు యుద్యోగానికి రావడం ఎలాంటిదంటే- పెద్దపెద్ద మొసళ్ళున్న చెరువులోకి తానానికి ఎల్లడం లాంటిదండి.... డాక్టరు బాబూ! సర్కసోళ్ళు రెండు సేతులోనే బోల్లు బంతుల్ని ఆడించే సేటుట్లు మాటమాటకీ ఆడపిల్లల్ని డిపార్టుమెంటులు మార్చేత్తుంటారండి. ఎందుకు మార్చేత్తుంటానేది రకరకాల రుచుల కోసవేఁనని తవఁరుకి ఏరే సెప్పక్కర్లేదనుకుంటానండి. ఇక ముండల కంపినీలో ఆడగుంటల్కి మా కంపినీలో ఆడగుంటల్కి ఇంక తేడా ఏటి సెప్పండి!.... ఇంతకీ ఏటంటే ఆ బొమ్మలు సమ్మెలో తల దూర్చలేదండి. పోని అలు తలదూర్చుద్దారనుకున్నా ఆ లంజకొడుకులు దూరనిత్తారేటి? తిన్నగ అమ్మాయిల ఇళ్ళకి జీపుల్ని, రిజరు పోలీసుల్ని పంపి మరి కంపినీకి రప్పించుకోడం!.... సెబా!.... ఆకరికి గమ్మత్తేటంటే డాక్టరు బాబూ! ఆడగుంటల్ని ఏం 'వస' తినిపించారోగాని లంజకొడుకులూ— ఆళ్ళంతా మేనీజుమెంటుకే వంతపాట. ఇదిన్నారుగాదు— మావుఁ నిజంగే గాడిదలవనోరండి ఆడగుంటలు. సూడండి ఎలాగుందో!"

"భలేగుందే."

"[illegible] ఏంటి? సమ్మెల్ని గాడిదలనడవా!"- అనిపించింది కొండయ్యకి.

కొండయ్యకి ఆ నరేషను థియేటర్లో వున్నట్టులేదు. ఇంట్లో మంచం మీద [illegible] కళ్ళు తెరవకుండానే పక్కనున్న పెళ్ళంతో ముచ్చటిస్తున్నట్టుగా [illegible].

"ఏదో చెప్తావుగాని కొండయ్యా, అసలు విషయం- సమ్మె ఏమయ్యిందో చెప్పేవుగాదు."

"అవునండి. అస్సలు సంగతే ఒగ్గేసినాం. మావు సమ్మె సేత్తున్నాం అని సెప్పేను గదండీ.... ఇక ఇనండి.... సమ్మె వారం రోజులు జరిగిందండి.... ఈలోగా యమ్డీగాడు 'నేను గాడిదలన్లేదు మొర్రో' అని సెప్తి కొట్టుకున్నాడు. కంపినీవోళ్ళు నా కొడుకుల్లాంటోళ్ళు, ఆళ్ళ నెందుకంటా నన్నాడు. అనని దానికి ఎందుకు చ్ఛెమాపణ సెప్పా లన్నాడు. చ్ఛెమాపణ సెప్పనుకాక సెప్పనూ అన్నాడు. ఆకరికి తగవు ఢిల్లీదాక పోనాదండి.... సూడండి! ఒవులు కుండేవన్న ఆళ్ళ [illegible]- ఆడు యమ్డీ అన్నాక ఆడికి బోల్డుదన్నుండక పోద్దా! ఆమెనక అక్కణ్ణుంచి పనీ, పాటులేని మంత్రి ఒకడొచ్చేడండి. వచ్చి కొండని 'కాపఫ్' సేస్సేడండి. సమ్మె సడన్బ్రేకు ఏసినట్టు సడనుగా ఆగిపోయిందండి. ఎందుకాగి పోనాది తెల్సాండి?"

"ఎందుకు?"

"ఇనండి మరి. మా పెసిడెంటు ఎదవ యమ్డీ ఎదవ కాడ కూడా లంచం తిన్నాట్టండి. ఎందుకు తిండండి ఎదవ లంజకొడుకు! యమ్డీని, గాడిదని పిల్లల్ని సేసి - ఆళ్ళ రొట్టి ముక్కల మీద సెడుగుడు ఆడేసా డండి కోతి లంజకొడుకు.... అప్పుడు మాతోటి ఏమన్నాడెరికాండి 'మన సంగతి ఢిల్లీ దాక ఎల్లింది. ఢిల్లీ మంత్రి సంగతంతా అరదం సేసుకుండు ....మనమీ సంగతి తప్పక అందు సూత్తానన్నాడు. వారం రోజులు యమ్డీని గజ గజ లాడించి నావు. కొమ్ములు తిరిగినోన్ని అలా గజ గజ లాడించేయడవు, వుచ్చ కారిపించేయడం సిన్న ఇసయ మేమీ కాదు. ఇక మీదట ఆడుగాని, మరెవడుగాని నోరు పారేసుకోలేదు.

మీ అండదండల వల్లే సమ్మె ఇజియం సాధించింది. ఇజియం సాధించేం గనకే వారం రోజుల జీతం కంపెనీ ఇచ్చేస్తుందన్నాడండి డాక్టరుబాబూ! ....జీతం ఇచ్చేయడవంటే ఏటెరుకాండి! మా 'ఎర్నుడ్ లీవు'ని కోసుకోని! ....అదండి ఆ లంజకొడుకు సాధించిన ఘనకారియం! మావు ఇంకా గొడ పెడ్తే ఏటన్నాడెరికాండి.... నెల్రోజుల్లో యమ్డీ కంపెనీ నుండి ఎల్లి పోతాడు. ఆడెళ్ళకపోతే నా వెళ్ళిపోతానన్నాడు. నప్పట్లు! ఏదీ నెలయ్యి ఆరెన్నెల్లయ్యింది. ఆడూ ఎళ్ళేదు. ఈడూ ఎళ్ళేదు. పెసిడెంటుగాడు అంత మాయ లంజకొడకండీ!"

"అలాంటప్పుడు వాణ్ని దించేసి మరోణ్ని ఎన్నుకోండయ్యా"

"అలాగే అనుకున్నావండి, కాని డాక్టరుబాబూ ఆకులాన్నకే పెసిడెంటు లంజకొడుక్కి ఆడి మూతులాన్నకే కక్కుర్తి లంజకొడుకులు కొంత మందున్నారండి. ఆళ్ళు కుక్కలకన్నా అద్దోన్నవండి – ముక్యంగా యూనియను జనరలు సెక్రట్రీ, కమిటీ మెంబర్లూను. కమిటీ మెంబరుల్లో ఇద్దరు పెసిడెంటుని తిట్టి యూనియన్నుంచి రాజీనామా సేస్సేరండి. మరి ఆలు రాజీనామా సేసేయడం సరిగా డబ్బులు అందకో, ఆడి మాయలు నచ్చకో మనకి తెల్దండి. కాని అప్పుడేనండి అన్నీ బయటకొచ్చినాయి. ఇదంతా రామన్‌గాడు నడిపిన నాటకవనీ, యమ్డీగాడు అసలు గాడిదల్లన లేదనీ, గాడిదలనక పోయినా యమ్డీ కాడ ఆడు లంచం కొట్టేసాడనీ.... మొత్తానికేటంటె మాలో మాకు తగాదాలూ, గ్రూపులూ వచ్చేసినాయండి కమ్మోల్లంత ఒక పారిటీ. రెడ్డీలంతా ఒక పారిటీ. బాపనోలంతా ఒక పారిటీ.... ఇలా కులాల పారిటీలండి— అందులో మళ్ళా క్రిష్ణాజిల్లా వోలంతా ఆలూ ఆలూ ఒకటండి. గోదావరిజిల్లా వోలంతా ఒకటండి. ఇశాకజిల్లా, సికాకుళంజిల్లా....ఇలా జిల్లా, జిల్లాకొక పారిటీలండి. సూడండి ఎలాగుందో కొన్ని పారిటీలు ఎలక్సను కావాలంటే మరికొన్ని పారిటీలు వద్దు, వద్దు, కాడానికి ఈల్లేదంటు న్నాయి. అంసేత మాలోమావు తిట్టుకోడాలూ, కొట్టుకోడాలూ మొదలయ్యాయండి. ఇదేఅదననుకొని మేనేజిమెంటు లంజ కొడకులు మమ్మల్ని ఎన్ని యిబ్బందులు పెట్టాలో అన్ని ఇబ్బందులు పెడుతున్నారండి. అప్పుడేనండి

ఎప్పుడెప్పుడో ఇప్పుడిలా యూయస్సయి దిగింది మాపేణాల మీదికి. నాకు మీద కొంతమంది పెసిడెంటుగాడి కాడకెళ్ళి – ఆడికి రెండు సేతులెత్తి దండం పెట్టి 'రచ్చించరా మాప్రెభో' అన్నాం. యీ ముసల్దాని పాతిం మీద కనీసం 'స్టే' తీసుకు రమ్మన్నావు( 'ఓ తప్ప కుండ' అన్నాడు మాయలోడు. కాని 'స్టే' తేవాలంటే డబ్బుతో పన న్నాడు. మరి డబ్బు ఏదీఅన్నాడు. ఎంత డబ్బు తినాన్న డబ్బూ డబ్బూ అంటాడు ఎదవ లంజికొడకు. ఆలమ్మ ముందు డబ్బుని కని ఆయెనక అన్నీ కిన్నాదిది లాగుంది. అప్పుడు సమ్మెకి వసూలు సేసిన అయిదువేలు ఏటి సేసేవురా కొడకా అంటే ఆ సొమ్మంతా సమ్మెకే అయిపోనా దంటున్నాడు. అయితే లెక్కలు సూపించరా నాకొడకా అంటే సెక్రట్రీ నడక్కోమంటున్నాడు సూడండి ఆడి గడుసుతనం.... సెక్రట్రీ నడిగితే లెక్కలు సూపించేదాక ఆగమంటున్నాడు. ఆర్నెల్లనుంచీ అలాగే అంటు న్నాడు కక్కుర్తి లంజికొడకు. మాపేరబ్బం అలాగుంది ఏం సేత్తాం అని నెత్తులు బాదుకొని – పాకిస్తాన్ మీద యుద్ధానికి అన్ని పారిటీలు దిగి కలిసి పన్జేసినట్టు మా కులాల పారిటీలు, జిల్లాల పారిటీలు ఏకవయ్యి ఒకొ క్కొక్కళ్ళం రెండేసి రూపాయలు చందా మళ్ళా ఇవ్వడానికీ, ఆడు కోర్టు కెళ్ళి 'స్టే' తీసుకు రాడానికి నిర్ణయం సేసుకున్నావండి.... ఆ లంజి కొడకు గోతులో నున్న మమ్మల్ని మట్టేసి కప్పేయకుండా, పైకి లాగి రక్షిస్తాడనే నమ్మక తప్పదండి. కాని, డాట్రుబాబూ ఇది సూశేరుగాదు. అసలాడు...."

"ఎస్....ఆపరేషన్ ఈజ్ ఓవర్.... సింహాచలం (కంపౌండర్) కొండయ్యని బెడ్డు మీదకి తీసుకెళ్ళు .... ఆఁ మేరీ (తెల్లనర్సు)! మరో ఆపరేషన్ కేసు వుంది గదూ?.... పేషంటు రడీగా వున్నాడా?.... తీసు కురా. క్విక్... ఫర్వాలేదు -లే కొండయ్యా నడవగలవ్... సింహాచలం ఇటెన్న తీసుకెళ్ళు." అని డాక్టరు రామారావు చేతులు కడుక్కోడానికి బేసిన్ దగ్గరకెళ్ళి పోయేడు.

సడెన్‌గా కొండయ్య కళ్లు తెరుచుకొని రెప్పవేయడం మరిచి

పోయేయి. నిరాటంకంగా వాగుతున్న నోరు వాగుడు ఆపేసినా - నోరు మూత పడకుండా సాగిపోయి పెద్ద సున్నాలాగుండి పోయింది!

* * *

ఆ రాత్రి - ప్రతి రాత్రిలాగే.... ఆ పెద్ద హోటల్లో - ఎయిర్ కండిషన్ గదిలో డాక్టరు రామారావు, రామన్, ప్రెసిడెంటు, మరో ముగ్గురు పెద్ద ఆఫీసర్లు చుట్టూ కూర్చొని కంపే ఆడుతున్నారు. వాళ్ళ మధ్య రకరకాల రూపాయిల నోట్లూ, కోడిగ్రుడ్లులూ, జీడిపప్పూ, మూడు బుడ్లులూ, ఆరు గ్లాసులూ వున్నాయి.

కొండయ్య సంగతి రామారావు అక్కడేమీ చెప్పలేదు.

రామారావులో గొప్ప గుణం ఏమిటంటే - అదే .... ఎక్కడ విషయం అక్కడే మరిచిపోతాడు.